RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి217 పేజీలు 04 శనివారం24 జనవరి2026

# ఎన్నిసార్లు విచారణతో వేధించినా తట్టుకుంటాం

**మన సాక్షి గొంతుక డెస్క్** లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెప్పినట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా తాము బాధ్యతగా ఉంటాం. ఎన్నిసార్లు విచారణల పేరుతో వేధించినా తట్టుకుంటాం.. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. ఎవరికీ భయపడం అని వెల్లడించారు. హీరోయిన్ల చుట్టూ జరుగుతున్న ప్రచారం నిజం కాదని స్వయంగా పోలీసులే స్పష్టం చేశారు. అయినా రాజకీయ స్వలాభం కోసం మంత్రులు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారు.. ఆధారాలతో హరీష్ రావు బయటపెట్టినా ఇప్పటివరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. స్వయంగా మంత్రి కుమారుడు గుండాగిరి చేస్తున్నా.. చర్యలు లేవు.. అక్కడ సిట్ కూడా లేదని అన్నారు. బొగ్గు కుంభకోణం కేసులో సీఎం రేవంత్ రెడ్డి బావమరిది కింగ్ పిన్ అని అని ఆధారాలు ఉన్నాయి.. చర్యలు తీసుకునే దమ్ము ప్రభుత్వానికి ఉన్నదా? అని కేటీఆర్ ప్రశ్నించారు.




# అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం...



**మన సాక్షి గొంతుక డెస్క్** తెలంగాణ కు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులో వచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్ చర్లపల్లి-ముజఫర్‌పుర్ (బిహార్) మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది.తాజాగా హైదరాబాద్‌కు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ దక్కింది. ఈ రైలు చర్లపల్లి నుంచి తిరునంతపురం నార్త్ మధ్య పరుగులు తీయనుంది. ఈ రైలును ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. వివరాలు...ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంరోజుననాగర్‌కోయిల్-మంగళూరు, తిరువనంతపురం-తాంబరం, తిరువనంతపురం-చర్లపల్లి అమృత్ భారత్ రైళ్లను, త్రిసూర్ - గురువాయూర్ మధ్య కొత్త ప్యాసింజర్ రైలును ప్రారంభించారు.

# డీఎంకే ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్...

**మన సాక్షి గొంతుక డెస్క్** డీఎంకే సర్కార్ పై మోడీ నిప్పులు చెరిగారు. స్టాలిన్ ప్రభుత్వం అవినీతి, మాఫియా, నేరాల్లో కూరుకుపోయిందని మోడీ తీవ్ర ఆరోపణలు చేశారు. వీటి నుంచి విముక్తి కల్పించాలంటే ఈసారి ఎన్డీయేకు మద్దతుగా నిలవాలని ఓటర్లను కోరారు.తమిళనాడులో డీఎంకే ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని, వీళ్లను సాగనంపే క్రమంలో ప్రజలకు తాము సాయం చేస్తామని ప్రధాని మోడీ తెలిపారు. తమిళనాడు మార్పు కోరుకుంటోందన్నారు. డీఎంకే ప్రభుత్వాని ప్రజలు ఇప్పటికే రెండుసార్లు అవకాశం ఇచ్చారని, అయినా విఫలమైందని మోడీ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని, అలాగే డీఎంకే కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం సడలిపోయిందని ఆయన తెలిపారు.



# అవును నేను నియంతనే

**మన సాక్షి గొంతుక డెస్క్** వేదికలపై తనదైన శైలిలో స్పందిస్తూ.. సంచలనాలు సృష్టించే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రపంచాన్ని విస్మయానికి గురిచేశారు.తనను తాను నియంతగా అభివర్ణించుకున్నారు. "చాలామంది నన్ను నియంత అని విమర్శిస్తుంటారు.. అవును, నేను నియంతనే. కానీ కొన్నిసార్లు వ్యవస్థలను చక్కదిద్దడానికి దేశానికి అలాంటి నియంత అవసరం" అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.దావోస్ ప్రసంగానికి లభించిన స్పందన పట్ల ట్రంప్ హర్షం వ్యక్తం చేస్తూనే.. తన విమర్శకులపై విరుచుకుపడ్డారు. "సాధారణంగా నన్ను ఒక భయంకరమైన నియంతలా చూస్తారు. కానీ నా నిర్ణయాలన్నీ కేవలం కామన్ సెన్స్ మీద మాత్రమే ఆధారపడి ఉంటాయి. ఇందులో లిబరల్ లేదా కన్జర్వేటివ్ అనే భేదం లేదు" అని ఆయన చెప్పుకొచ్చారు.






# 14000 మంది ఉద్యోగులపై వేటు

**మన సాక్షి గొంతుక డెస్క్** ఆన్‌లైన్ దిగ్గజ వ్యాపార సంస్థ అమెజాన్‌లో దాదాపుగా మరో 14000 కార్పొరేట్ ఉద్యోగాలపై వేటు పడనుంది.మంగళవారం నుంచి ఈ తొలిగింపుల ప్రక్రియ చేపడుతారని వెల్లడైంది. వచ్చే వారంలో ఈ కీలక పరిణామం జరుగుతుందని రాయిటర్స్‌తెలిపింది.

# రిటైర్మెంట్ అయినా అధికారులను వదిలిపెట్టం




**మన సాక్షి గొంతుక డెస్క్** రిటైర్మెంట్ అయినా వదిలిపెట్టబోమనీ, ఏ పొక్కలో దాక్కున్నా, సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొచ్చి విచారిస్తామంటూ చట్టాన్ని అతిక్రమించి పని చేసే అధికారులు, పోలీసులకు బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్రావు హెచ్చరించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారుసొంత డబ్బులతో, సొంత లాయర్లను పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని వ్యాఖ్యానిం చారు. రిటైర్మెంట్కు దగ్గరగా ఉన్న అధికారులను సిట్లో పెట్టి తమ మీద ప్రయోగిస్తున్నారని చెప్పారు. అధికారులు అన్యాయంగా, అక్రమంగా వ్యవహరిస్తే, ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే ఎవర్నీ వదిలి పెట్టే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. చట్టాన్ని అతిక్రమించినా, న్యాయబద్ధంగా వ్యవహరించకపోయినా, తప్పుడు లీకులు ఇచ్చినా ఆ పోలీసులను వదిలి పెట్టబోమని హెచ్చరించారు



# ముత్యంపేటలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్మల్యాల** మండలంలోని ముత్యంపేట గ్రామంలో శుక్రవారం నాడు 'నేతాజీ యూత్' ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన నేతాజీ చిత్రపటానికి విగ్రహానికి యూత్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, యువకులు, వివిధ సంఘాల సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ చూపిన తెగువ, ధైర్యం నేటి యువతకు ఆదర్శమని అన్నారు. దేశం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు నేతాజీ అని కొనియాడారు. యువత అంతా ఏకమై గ్రామాభివృద్ధికి, దేశ ప్రగతికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

### మడుపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు

# 22 కోట్లు రూపాయలు మంజూరు



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మడుపల్లి** 5,6,7 వార్డులలో 22 కోట్ల రూపాయలతో అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మరియు ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క మడుపల్లి గ్రామంలో 22 కోట్ల రూపాయలతో అండర్ డ్రైనేజ్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడంతో మడుపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మడుపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు కొరకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు మడుపల్లి గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతాజీ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి



**మన సాక్షి/మల్యాల ప్రతినిధి**భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించిన గొప్ప దేశభక్తుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నేడు మల్యాల మండలం ముత్యంపేట లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు నేరెళ్ళ శ్రీనివాస్ హాజరై, నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ... బ్రిటిష్ పాలన నుండి భారతమాత విముక్తి కోసం నేతాజీ చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. "నాకు రక్తాన్ని ఇవ్వండి.. మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అని నినదించి, యువతలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన మహనీయుడు నేతాజీ అని గుర్తుచేశారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తెరిగి నడుచుకోవాలని సూచించారు.

### 21 వ వార్డులో ప్రచారం చేస్తున్న

# బిఆర్ఎస్ నేతలు



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారాల్లో భాగంగా 21వ వార్డు లో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు పరచకుండా ప్రజలకు బాకీ పడిన విషయాన్ని ఓటర్ల దృష్టికి తీసుకువస్తూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మధిర అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి వీధి,వీధి సిమెంటు రోడ్లతో అభివృద్ధి చేస్తే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో మంచి మంచి సిమెంటు రోడ్లన్నీ పగలగొట్టి విధ్వంసం సృష్టించిన కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్రాజు,మాజీ సొసైటీ అధ్యక్షులు బిక్కి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు కనుమూరు వెంకటేశ్వరరావు, సెక్రటరీ అరిగె శ్రీనివాసరావు,పరిష శ్రీనివాసరావు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపాల్ నగర్ లో పార్కు స్థలాన్ని కబ్జా నుండి కాపాడిన హైడ్రా...




**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 23** హైదరాబాద్ కూకట్ పల్లి ప్రాంతంలో గల గోపాల్ నగర్ పార్కు స్థలాన్ని కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నం చేసి షెడ్ లు నిర్మించారు. ఈ విషయమై స్థానికులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లగా కబ్జాల నుండి హైడ్రా పార్కు స్థలాన్ని రక్షించింది. 3,300 గజాల పార్క్ భూమిపై అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదుతో హైడ్రా విచారణ జరిపి ఈ చర్యలు చేపట్టింది. పార్కు స్థలంలో హైడ్రా కు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడంతో గోపాల్ నగర్ కూకట్ పల్లి స్థానిక వాసులు హైడ్రా చర్యలను అభినందించారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు మరువలేనివి

**(గోదావరిఖని పట్టణం) (మన సాక్షి గొంతుక)** భారత స్వాతంత్ర్య సమర యోధుడు, సాయుధ పోరాట యోధుడు,జాతీయ సైన్యం ముఖ్యులు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఆల్ ఇండియా యూత్ లీగ్) రాజకీయ పార్టీ వ్యవస్థాపకులు, నిస్వార్థ దేశ సేవకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థల




ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుక ఘనంగా జరిగింది. ముందుగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి. స్వప్నమహేష్ లు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నేతాజీ దేశానికి చేసిన నిస్వార్థ సేవలను వారు స్మరించుకున్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే మహనీయులు నేతాజీ ని ఆదర్శంగా తీసుకొని సేవలను అందించాలని కోరారు. మన దేశంలో రోజు రోజు కు పెరుగుతున్న లంచగొండి తనం, అవినీతి నిర్మూలన వంటి సమాజ రుగ్మా తలను పూర్తిగా తగ్గించే భాద్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. అవినీతి నిర్మూలన తగ్గించడానికి యువకులు నడుము కట్టాలని వేడుకున్నారు. స్వాతంత్ర్య సంగ్రమం ఎంతోమంది మహనీయుల కృషి వల్ల ఏర్పడిందని మహనీయులు దేశ అభివృద్ధి కోసం కన్న కళలును భవి భారత పౌరులే సాహకారం చేయాలని గుర్తు చేసారు. భ్రష్టు పట్టిన రాజకీయాలను కూడా బాగు చేసే భాద్యత యువతదే అని అన్నారు. మహనీయుల ఆశయాలు నెరవేరాలంటే ఒక్కటే ఒక్కటి చేయండి. దయచేసి ఓటుకు నోటు తీసుకోకండి అని వేడుకున్నారు.

# రాజకీయాలకు కొత్త దిశను చూపుతున్న మంత్రి నారా లోకేష్



**( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 23:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు తెలంగాణ టి ఎన్ ఎస్ ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ ఆదేశాల మేరకు.. కర్మాన్ఘాట్ హనుమాన్ దేవాలయంలో మంత్రి నారా లోకేష్ పేరుపై అర్చన చేయించి 101 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది... సవిందర్ చౌహాన్ టిఎన?స?ఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ..యువ నాయకత్వానికి ప్రతీక, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు!?తెలుగుదేశం పార్టీ వారసత్వాన్ని గర్వంగా మోస్తూ, ఆధునిక రాజకీయాలకు కొత్త దిశను చూపుతున్న ధీశాలి లోకేష్ . కేవలం పేరుతో కాకుండా, తన పనితీరుతో రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. విద్యా, ఐటీ, నైపుణ్యాభివృద్ధి..రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే కీలక రంగాలపై స్పష్టమైన దూరదృష్టితో ముందుకెళ్తున్నారు. యువతకు అండగా..నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా, వారి ఆశయాలకు స్వరం ఇస్తూ ప్రజాక్షేత్రంలో నిరంతరం శ్రమిస్తున్నారు. బాధ్యతాయుత పాలన..నిరంతర కృషి, పారదర్శకమైన నిర్ణయాలతో కొత్త తరం నమ్మకానికి నిలువెత్తు రూపంగా నిలిచారు. రాష్ట్రాభివృద్ధి పథంలో మీ నాయకత్వం మరిన్ని వెలుగులు నింపాలని, మీరు నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో డిజె శివకుమార్, మురళీధర్, సాయిరాం, చౌట గణేష్, జయేందర్, పరమేష్, మహేష్, వినయ్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ని భ్రష్టు పట్టిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.



**(గోదావరిఖని పట్టణం )(మన సాక్షి గొంతుక )**సింగరేణి సంస్థ ను తమ జేబు సంస్థగా వాడుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భ్రష్టు పట్టిస్తున్నాయని, సింగరేణి ని గాడిన పెట్టేందుకు కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థ 2014 కు ముందు బాగానే ఉందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి లో రాజకీయ జోక్యం వల్ల యూనియన్ లను డమ్మి చేసి సర్పంచ్ దగ్గర నుంచి మంత్రుల వరకు పైరవీలు చేసుకొనేందుకు స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా సంస్థ కు రావాల్సిన 26 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సింగరేణి బకాయిలు ఇంకా పెరిగి నేడు అవి 48 వేల కోట్ల కు చేరాయని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో కొత్త గనులు రావాలన్న, వచ్చిన వాటిని తవ్వాలన్న డబ్బు అవసరం అని, బకాయిలు సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా కొత్త గనులు ఎట్లా తవ్వతారని ఆయన ప్రశ్నించారు. సింగరేణి లో గత ప్రభుత్వం చేయి పెడితే ఈ ప్రభుత్వం కాలు పెట్టి సింగరేణి సొమ్ము ను దుబారా చేస్తూ సంస్థ కు, కార్మికుల కు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను లు మాట్లాడగా, నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి, సిర్ర మల్లికార్జున్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అజీం పాషా, పర్లపెల్లి రామస్వామి, ఎరవెల్లి రాజయ్య, గొడిశల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



### రామగుండం జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో రూ.4 కోట్ల

# వ్యయంతో చేపడుతున్న నూతన భవనం

**(రామగుండం పట్టణం) (మన సాక్షి గొంతుక)** నిర్మాణం, స్కూల్ కిచెన్డైనింగ్ హాల్, అదేవిధంగా అడిటోరియం మరియు ప్లే గ్రౌండ్‌లో రన్నింగ్ ట్రాక్ పనులను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరిశీలించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల అభివృద్ధితో విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.
పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ అమ్రిన్ ఫాతిమా సలీం బేగ్ గారు, పాఠశాల సిబ్బంది, అధికారులు,రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతలపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలి



**స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 23, (మనసాక్షి గొంతుక) :** బీఆర్ఎస్ నేతలపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ప్రజలను తప్పుదోవ పట్టించే వెకిలి చేష్టలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల కాలం గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చడం లేదని అన్నారు. తెలంగాణ ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని ఇప్పుడు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. సిట్ కేసులు కేవలం ఆరోపణలకే పరిమితమని, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న డీజీపీ గత ప్రభుత్వ హయాంలో జరిగిన ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని, అలాంటి వ్యక్తికి ఇప్పటివరకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణను చంద్రబాబు కాళ్ల ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఆంధ్రాకు అవసరమైనన్ని నీళ్లు ఇస్తానని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. వ్యక్తిగత విషయాలపై జీవోలు తీసుకురావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో 106 మంది విద్యార్థులు మరణించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని శివునిపల్లిలో నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ఆకుల కుమార్, మారపాక రవి, తాటికొండ సురేష్ కుమార్, చల్లా చందర్ రెడ్డి, మాచర్ల గణేష్, రాజన్ బాబు, మారెపల్లి ప్రసాద్, ఆకారపు అశోక్, పావని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన

### – అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్



**(రామగుండం పట్టణం )(మన సాక్షి గొంతుక)** ఓటు హక్కు ప్రతి పౌరుడు బాధ్యత– ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలిఅంతర్గాం మండలం అంతర్గం తాహ శీ ల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థుల చేత జాతీయ ఓటర్ దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తా వద్ద ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు కూడా ఓటు హక్కు వినియోగించుకోవడం వారి హక్కు అని కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటర్లతో ప్రతిజ్ఞ భారతదేశ పౌరులమైన మేము, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ విద్యార్థిని, విద్యార్థుల చేత, గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని, ఓటు హక్కు మన ఆయుధం, ఓటు హక్కు వినియోగించుకోవడం మన హక్కు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ ప్రతిజ్ఞ చేయించి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహశీ ల్దార్ మల్యాల తిరుపతి, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఎ. సుమలత, గిరిధవార్లు సడెంక శ్రీమాన్,సెర్వేర్ లలిత,ఎం పి ఎస్ ఒ మల్లెపెల్లి శైలజ, ఆపరేటర్ పులి సతీష్,జి.వేణు,జి పి ఒ, జి పి ఒ జిల్లా అధ్యక్షులు మల్రి శంకర్ స్వామి,వివిధ గ్రామాల జి పి ఒ లు న్యాతారి వినోద, బి. పుష్పలత, పి. రాజకుమార్,ఎన్. శ్రీనివాస్, కె. పోచం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శోభ, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల 11వ వార్డు అంగన్వాడిలో సందడి..11 మంది పిల్లలకు అక్షరాభ్యాసం



**మన సాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్మల్యాల మేజర్** గ్రామపంచాయతీ పరిధిలోని 11వ వార్డులో గల అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారుల కోలాహలం నెలకొంది. కేంద్రంలోని 11 మంది చిన్నారులకు స్థానిక వార్డు సభ్యులు శనిగారపు తిరుపతి, కటుకూరి కావేరి చేతుల మీదుగా సామూహిక అన్నప్రాసన మరియుఅక్షరాభ్యాస కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ... పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు మంచి పోషకాహారం ఎంతో అవసరమని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అధిక సంఖ్యలో అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. అంగన్వాడిలో ప్రభుత్వం అందించే బలవర్ధకమైన ఆహారంతో పాటు, పిల్లలకు మంచి విద్య కూడా అందుతుందని తెలిపారు. అంగన్వాడి సేవలను వార్డు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంతోషి, ఆయా రేణుక, చిన్నారుల తల్లిదండ్రులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రసులబాద్ గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి




**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం రసులబాద్ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో శుక్రవారం రోజు సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలోని వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. గ్రామంలో నాలుగో వార్డ్, మూడో వార్డులో అండర్ డ్రైనేజ్ పనులు కావాలని గ్రామ ప్రజలు కోరడం జరిగింది. పాలకవర్గం వీటిపై తీర్మానం చేసి పనులు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, వార్డు సభ్యులు మల్లేశం, భౌదూర్, మంజుల, పంచాయతీ కార్యదర్శి బాల్ నర్సింగ్, పాఠశాల హెచ్ఎం సుప్రియ, రమేష్, గ్రామ పెద్దలు యాదయ్య, శ్రీనివాస్, సందీప్, సంతోష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల ఆట స్థలానికి నాలుగు ట్రిప్పులు గ్రావెల్ సహాయం చేసిన కోట వెంకటకృష్ణ దంపతులు



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర** మండలం దెందుకూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి వర్షాకాలంలో ఇబ్బంది అవుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం రాజకుమారి మరియు ఉపాధ్యాయులు సమస్యను గ్రామ పెద్దలు దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు,కోట వెంకటకృష్ణ దంపతులు ఉన్నత పాఠశాలకు 4 ట్రిప్పులు గ్రావెల్ తోలించారు.ఇందుకుగాను దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు, పాఠశాల పిడి వై చిన్ని మరియు ఉపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ చేరికలు



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్ధిపేట జిల్లా చేర్యాల పట్టణానికి చెందిన వీరబత్తిని సదానందం శు క్రవారం రోజు బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం రోజు ఆయన చేర్యాలలో పలువురు నేతలతో కలిసి గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని పేర్కొన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలంతా ఐకమత్యంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, సకలజనం మెచ్చిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఆయన పేరు వింటేనే కాంగ్రెస్ నాయకులకు వణుకు పుడుతుందని వ్యాఖ్యానించారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి కేసీఆర్ మరోసారి చరిత్ర సృష్టించడం ఖాయమని ఎమ్మెల్యే పల్లా ధీమా వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్లో చేరిన వీరబతిని సదానందంను ఆయన అభినందించారు.

## కొండగట్టులో అర్చకుల నిరసన.. ఈవో తీరుపై ఆగ్రహం



**మనసాక్షి/మల్యాల ప్రతినిధి, ఎన్, శ్రీనివాస్జగిత్యాల** జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్యాల మండలం ముత్యంపేట– కొండగట్టు అంజన్న ఆలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆలయ ఈవో (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆలయ అర్చకులు నిరసనకు దిగారు.ఆలయం ముందు బైఠాయించిన అర్చకులుఈవో తీరును నిరసిస్తూ అర్చకులు ఆలయ ప్రధాన ద్వారం ముందు బైఠాయించారు. ఈవో అర్చకులను, సిబ్బందిని దుర్భషలాడుతు సస్పెండ్ చేస్తామంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. తమకు న్యాయం జరిగే వరకు కదిలేది లేదని భీష్మించుకూర్చున్నారు.అర్చకుల ఆందోళన విషయం తెలుసుకున్న పలువురు స్థానికులు, భక్తులు అక్కడికి చేరుకున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, ఈవో తీరుపై విచారణ జరిపి తమ సమస్యలను పరిష్కరించాలని అర్చకులు డిమాండ్ చేశారు.

## పతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 23, చేగుంట మండలం చందాయిపేట్ గ్రామం లో ఓటర్ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు ఊర్మిళ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ నగేష్ గుప్తా, సెక్రటరీ కృష్ణ, విద్యార్థుల చేత ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని,ఎటువంటి ప్రభావాలకు,లోను కాకుండా, కుల, మత,వర్గ, భాష భేదాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుగా భావించి అందరూ వినియోగించుకోవాలన్నారు అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ, సర్పంచ్ మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, పంచాయతీ సెక్రటరీ కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఫీల్డ్ అసిస్టెంట్ బుడ్డ ప్రదీప్, అంగన్వాడీ టీచర్, ఆశవర్కర్ లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మధిర లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్**తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, డైనమిక్ యంగ్ లీడర్,ఎపి రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి.టిడిపి నాయకులు,కార్యకర్తల సమక్షంలో,ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కేక్ కట్ చేసారు.ఈ సందర్భంగా డాక్టర్ రామనాథం మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర పేరుతో ఎపి లో సుమారు 4వేల కిలోమీటర్లు పర్యటించి ఎక్కడికక్కడ ప్రజాసమస్యలు తెలుసుకుంటూ అశేష ప్రజాదరణ పొందారని, తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడానికి ఆయన చేసిన పాదయాత్ర కూడా ఎంతగానో దోహదపడిందని తెలిపారు. ఉన్నత విద్యావంతుడైన లోకేష్ సారథ్యంలో ఐటి రంగం ఆంధ్రప్రదేశ్ లో కొత్త పుంతలు తొక్కిందని, ప్రతిష్ఠాత్మక దిగ్గజ ఐటి కంపెనీలు తమ కార్యాలయాలను విశాఖపట్నంలో నెలకొల్పటంలో లోకేష్ చేసిన కృషిని రామనాథం కొనియాడారు.రాజకీయంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులందరి తరపున లోకేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నారా లోకేష్ మరియు వారి కుటుంబ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామనాథం,రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు,పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు,రూరల్ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు,నాయకులు చెరుకూరి కృష్ణారావు,మేడా వెంకటేశ్వరరావు,అనుమోలు సతీష్,వాసిరెడ్డి ప్రకాశరావు, పాశం రామనాథం,గడ్డం మల్లికార్జునరావు, వంకాలపాటి వెంకట నాగేశ్వరరావు,వాసిరెడ్డి ఉపేంద్ర,ములకలపల్లి వినయ్,యడవల్లి శ్రీధర్, వీరవల్లి కోటేశ్వరరావు, నల్లమల సీతారామయ్య, కేశవపట్నం రామయ్య,గద్దె నరసింహారావు,వేల్పుల కొండ,చెన్నం స్వామి, మాదాసు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. పూజానంతరం అర్చకులు అనంతాచార్యులు హాజరైనవారందరికీ తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మధిర ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, బాలింతలకు పండ్లు పంచిపెట్టారు.



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం సన్నిధిలో సినీ హీరో సుమన్ ప్రత్యేక పూజలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో 11వ శతాబ్దపు మహిమగల బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో శుక్రవారం సినీ హీరో సుమన్ ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్ ఆయనకు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆయనకు అర్చకులు వేదశ్వీరచనం అందజేశారు. ఆలయ ధర్మకర్త వీడియోరావు, ప్రచార కమిటీ చైర్మన్ దయాకర రాజు స్వామి, చైర్మన్ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, గౌరవాధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, డబ్బింగ్ ఆర్టిస్ట్ కృష్ణవేణి, హీరోని స్వామివారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ పురాతన శివాలయాన్ని దర్శించుకోవడం ఎంతో అనుభూతినిచ్చిందని తెలిపారు. మరల సమయం చూసుకొని కుటుంబ సభ్యులతో కలిసి శివాలయానికి వచ్చి స్వామివారికి అభిషేకం చేసుకుంటానని పేర్కొన్నారు. కాలభైరవుడి ముందు గల కోరిన కోరికలు తీర్చే రాయిని హీరో సుమన్ దైవ భక్తితో పట్టుకోగానే కుడి వైపు తిరిగింది. భక్తులు, ఆయన అభిమానులు ఒక్కసారిగా సుమన్ ను చూడగానే హీరోతో ఫోటోలు దిగి ముచ్చటపడ్డారు. అన్నదాన సత్రంలో ఆలయ నిర్వాహకులతో కలిసి భోజనం చేసి నగరానికి తిరుగు ప్రయాణమయ్యారు.

## చెన్నకేశవ స్వామి కి ఆభరణాలు సమర్పించిన మదన్ మోహన్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 23** హైదరాబాద్ ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన కీర్తి శేషులు పెరుమాండ్ల కనుకయ్య, వీరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు. గ్రామ శ్రేయోభిలాషి పెరుమాండ్ల మదన్ మోహన్, ప్రభావతి దంపతులు, అతని కుమారుడు పెరుమాండ్ల కిషోర్శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కి ఆభరణాల సమర్పించడం జరిగినది.స్వామి వారికీ కిరీటం, స్వామి వారి వక్ష స్థలము, పాదములు, వెండి తో ఎంతో పవిత్రముగా భక్తి తో చేపించి, ఆలయ కమిటీకీ గ్రామ సర్పంచ్ కి గ్రామ ప్రజలకు అంకితము చేయడము జరినది.ఈ సందర్భంగా నీరుకుళ్ళ గ్రామ ప్రజలు మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తడక నీరజ- శ్రీను శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ తాటిపర్తి మోహన్ రావు నీరుకుళ్ళ గ్రామ మాజి ఎంపిటిసి మానగాని శంకర్, ఆలయ కమిటీ వైస్ ఛైర్మెన్, అర్షం రాజేందర్, ఆలయ కమిటీ మెంబెర్స్, అంకతి రాజ్ కుమార్, అర్షం అహల్య, లొల్లటి రాజు, చెన్నకేశవ స్వామి లైట్ వెయిట్ బ్రిక్స్ కంపెనీ యజమాని సంపెల్లి నర్సింగ రావు , కొండపర్తి శ్యామ్ ప్రసాద్,తడుక రవీందర్, ఉడుత మురళి, ఓదెల భీముడు, మనగాని నాగరాజు,అర్చకులు వద్దెవరం నవ్య గోపి పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వర్తించాలన్న జిల్లా ఎన్నికల అధికారి



**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి23** కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల విధులు నిర్వహించే ఆర్ ఓ ఏ ఆర్ ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత ఆర్వో ఏఆర్వోలతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్వో ఎ ర్వోలకు పలు కీలక సూచనలు మార్గదర్శకాలు చేశారు. ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.మున్సిపాలిటీ ఎన్నికలు చాలా కీలకమైనవని అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు నాలుగు మున్సిపాలిటీలు కలిసి. 15 0 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులు ఉన్నాయన్నారు ఒక ఆర్ఓ కి మూడు పోలింగ్ కేంద్రాలు అప్పగించి నట్లు . ఆర్వో నోటిఫికేషన్ విడుదల అయిన వెంటనే నోటిఫికేషన్ తేదీ నుండి మూడు రోజులపాటు నామినేషన్లు తీసుకోవాలని నాలుగో రోజు స్కూటీని చేయాలని వ్యాలిడిటీ నామినేషన్లు డిస్ప్లే చేయాలని నామినేషన్లు ఉపసంహరణ ఉంటుందన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ అయి ఉండాలన్నారు ప్రాపోజర్ మాత్రం ఆ వార్డుకు సంబంధించిన ఓటర్ అయి ఉండాలని చెప్పారు. పోటీదారుడు ఏ వార్డులోనైనా పోటీ చేయవచ్చని సూచించారుఎన్నికల ముందు ఎన్నికల సామాగ్రి సేకరించడం ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్ సిద్ధం చేసుకోవడం టెండర్, చాలెంజ్ ఓట్స్, పి ఓ డైరీ అన్ని పత్రాలు నింపడం , పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్ కౌంటింగ్ ప్రక్రియ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం, నియామక పత్రాలు అందించడం తదితరఅంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, సంబంధిత మున్సిపల్ కమిషనర్స్, ఆర్వో ఏఆర్వోలు పాల్గొన్నారు

# సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..



**(గోదావరిఖని పట్టణం) (మన సాక్షి గొంతుక)** గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణమిని మేడారంగా సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణగోదావరిఖని జాతర స్థలాన్ని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్గోదావరిఖని, సమ్మక్క సారలమ్మ జాతరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారుశుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి గోదావరిఖని సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జనవరి 28 నుంచి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రానున్నారని,8 నుంచి 10 లక్షల వరకు భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థ దాదాపు 7 నుంచి 8 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్లు చేసిందని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మరో 2 కోట్ల రూపాయలను జాతర కోసం ఖర్చు చేశామని అన్నారు. భక్తుల వాహనాలకు సంబంధించిన పార్కింగ్ నుంచి మళ్లీ తిరిగి వెళ్లే వరకు అవసరమైన ఏర్పాట్లు ప్రణాళిక బద్ధంగా చేశామని అన్నారు.జాతర నిర్వహణకు సంబంధించి సింగరేణి, ఎన్టిపిసి , మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతరను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యత కల్పించే అదనపు కార్మికులను ఏర్పాటు చేశామని అన్నారు.గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసే వారికి అవసరమైన షవర్స్, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది అవసరమైన మందులు తోపాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తారని, గజ ఈత గాళ్లను అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతంలో ప్రతి ఇంటి నుంచి పెద్ద ఎత్తున సమ్మక్క సారలమ్మ జాతర జరుపుకుంటామని అన్నారు. ప్రజలకు మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా సమ్మక్కసారలమ్మ జాతర అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రస్తుతం బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.జాతర నిర్వహణకు సంబంధించి కమాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్నామని , సీసీ కెమెరాలతో కూడిన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గోలివాడ ప్రాంతంలో కూడా 3 కోట్ల రూపాయలు ఖర్చు చేసి జాతరకు ఏర్పాట్లు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. 5 నుంచి 6 లక్షల మంది పైగా భక్తులు గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసి అమ్మవార్లను దర్శించుకుంటారని , 2వ మేడారం గా గోదావరిఖని పేరుగాంచిందని ఎమ్మెల్యే తెలిపారు. సమ్మక్క సారలమ్మ జాతరలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి గోదావరి నదిలో పుణ్యస్నానం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాలకుర్తి మండలం ఫర్టిలైజర్ సిటీ లోని జడ్పీ స్కూల్ ను కలెక్టర్ పరిశీలించి అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు పాలకుర్తి మండలం ఈసల తక్కలపల్లి లోని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జి 1 జీఎం లలిత్, దేవదాయ శాఖ కమిషనర్ , గోదావరిఖని జాతర కమిటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి విమల సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గట్టుమీది పాండారి కుటుంబానికి ఆర్థిక సాయం

## అందజేసినసర్పంచ్వార్డుమెంబర్ లు

**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి 23** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని బుజారంపేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల కార్యకర్త గట్టుమీది పాండరి ఇటీవల చాపల వేటకు వెళ్లి నీటిలో పడటం వలన మృతి చెందారు. ఆయన అకాల మరణం కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది.ఈ విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ లతో పాటు గ్రామంలోని సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంటనే స్పందించి, మృతుడి కుటుంబానికి ఆర్థికంగా, మానసికంగా భరోసా కల్పించేందుకు ముందుకు వచ్చారు. పార్టీ కార్యకర్త చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో నాయకులు కలిసి రూ. 20,000 నగదు ఆర్థిక సాయం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తల కుటుంబాలను ఎప్పటికీ విస్మరించబోమని, ఇలాంటి కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. గట్టుమీది పాండరి పార్టీ కోసం చేసిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని, ఆయన కుటుంబానికి అవసరమైన సహాయం భవిష్యత్తులో కూడా అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని సర్పంచ్ పట్లోళ్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ కౌడిపల్లి గోపాల్, మాజీ సర్పంచ్ వనజ శ్యాంసుందర్రావు, కర్నె జగన్మోహన్ రెడ్డి, నాయికోటి లింగం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్2026 సర్వే..



**(మన సాక్షి గొంతుక) జనవరి 23 పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు**ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్2026 లో భాగంగా అంతరం అడవి కౌలురు నార్త్ బీట్లో శుక్రవారం ఫీల్డ్ సర్వే నిర్వహిస్తున్నామని పినపాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ( ఖీ=ా) తేజస్విని తెలిపారు. ఈ సందర్భంగా ఖీ=ా మాట్లాడుతూ స్లోత్బేర్, బైసన్, సాంబార్ డీర్ తదితర వన్యప్రాణుల సంచారానికి సంబంధించిన పాదముద్రలు, ఇతర సూచక గుర్తులు గుర్తించినట్లు ఎఫ్ఆర్వో తేజస్విని తెలిపారు. సర్వేలో భాగంగా ఫోటోలు సేకరించామని, వన్యప్రాణుల ఉనికి, నివాస పరిస్థితులపై సమగ్ర అధ్యయనం కొనసాగుతుంది అని అన్నారు.. వన సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణకు ఈ సర్వే కీలకమని అధికారులు పేర్కొన్నారు...ఈ కార్యక్రమం లో అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

### పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో హీరో

## సుమన్ ప్రత్యేక పూజలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**శంకర్పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడ గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో శుక్రవారం సినీ హీరో సుమన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మన్ మాధవరెడ్డి సినీ హీరోను అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, అమ్మవారి దయతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారిని కోరుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతి వేడుకలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ జనవరి 23** హైదరాబాద్ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహోన్నతమైన వ్యక్తి నిష్కలంక దేశభక్తుడు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 130వ జయంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జోజి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ నెలకొల్పి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ముప్పు తిప్పలు పెట్టాడని 11 సార్లు ఆంగ్లేయుల చేత జైలులో బంధించబడ్డప్పటికీ పోరాటపటిమను వీడకుండా స్వాతంత్రం ఇచ్చేది కాదు తీసుకునేది అని చెప్పి ఈ దేశం కోసం మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్రం ఇస్తాను అని చెప్పిన సుభాష్ చంద్రబోస్ పోరాట పటిమ దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయం అని ఆయన అన్నారు. దేశం కోసం నేతాజీ ఏవిధంగా పనిచేశారో ప్రజల కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పనిచేస్తుందని సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానం దేశానికి రక్ష అని జననం తప్ప మరణం లేని ఏకైక వీరుడు సుభాష్ చంద్రబోస్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కన్వీనర్ సయ్యద్ తోఫీక్ అలీ సెంట్రల్ కమిటీ చైర్మన్ అందే బీరయ్య సెంట్రల్ కమిటీ మెంబర్ రవి ప్రసాద్ రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జ్ రాములు యాదవ్ సీనియర్ నాయకులు దేశ్ పాండే మీడియా ఇంచార్జ్ టి రాజగోపాల్ మరియు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు అన్నీ కల్పిస్తాం: కిచ్చెన్న



**మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 23:)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ, మంకాల్ డివిజన్ నాయకులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి భేటీ అయ్యారు.ఫ్యూచర్ సిటీ, ఈసిటీ రాకతో శరవేగంగా తుక్కుగూడ, మంకాల్ డివిజన్లు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు.ఓఆర్ఆర్ అందుబాటులో ఉండటం వల్ల విల్లాలు, నివాస సముదాయాలు విపరీతంగా పెరిగాయని... అందుకు తగ్గట్లు మౌలిక వసతుల ఏర్పాటుకు స్థానిక నాయకులు కృషి చేయాలని కెఎల్ఆర్ సూచించారు.ఎన్నికలకు సిద్ధం కావాలి: లక్ష్మారెడ్డి డివిజన్ల వారీగా రిజర్వేషన్లు ఏమొచ్చినా... నిలబడే అభ్యర్థులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉండాలని కిచ్చెన్నగారు తెలిపారు.జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకత్వం పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ సహా అనేక సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయని లక్ష్మారెడ్డి తెలిపారు.విపక్షాల రాద్ధాంతం తిప్పికొట్టండి- సోషల్ మీడియా వారియర్స్ కు కేఎల్ఆర్ సూచనరెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా... బీజేపీ/ బిఆర్ఎస్ ఒక్కటై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. వారి కుట్రలు, ఎన్నికల ఎత్తుగడలను చిత్తు చేయాలని సోషల్ మీడియా వారియర్స్ కు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎక్స్ లెంట్ పాఠశాలలో వసంతపంచమి వేడుకలు..




**(మన సాక్షి గొంతుక) జనవరి 23,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు**జ్ఞానం వాక్కు విద్య మొదలైన శక్తులే సరస్వతి మాత అని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం అశ్వాపురం లోని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత పంచమి వేడుకల్లో పండితుల మంత్రోచ్ఛారణల మధ్య తల్లిదండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం నిర్వహించామని మండలంలోని అన్ని గ్రామాల నుంచి తల్లిదండ్రులు అత్యధికంగా పాల్గొన్నారని అన్నారు..కార్యక్రమా అనంతరం నూతనంగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు...



**(మన సాక్షి గొంతుక), జనవరి 23,పినపాక ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు.**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామంలో ఉప సర్పంచ్ బొల్లినేని గణేష్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. తొలుత నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఘన నివాళులు అర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ..స్వాతంత్ర్యం ఎవరో ఇచ్చేది కాదు అని పోరాటంతోనే సాధించుకోవాలి అని బలంగా నమ్మి ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించిన స్వాతంత్ర్య సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. అలాగే చంద్రబోస్ దేశభక్తి, ధైర్యం, పోరాట పటిమ, క్రమశిక్షణే ఆయన జీవన విధానమని. నేతాజీ చూపిన పోరాట మార్గం నేటికీ ఆదర్శనీయమని అన్నారు.. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళులర్పించి అయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కృషి చేయాలనీ కోరారు..ఈ కార్యక్రమం లో గ్రామస్తులు రాసాల రామయ్య,రాసాల కొమరయ్య,తోట సత్యనారాయణ,పోతురాజు ముత్తయ్య,రాసాల రమేష్,దోసపాటి చింటూ,మునుకోటి ప్రమీల,జటంగి నగేష్,గజ్జి లోహిత్,డిస్ రవి,జెట్టి మధు,జక్కుల మనోజ్,బత్తుల నాగరాజు,తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు...



మన సాక్షి గొంతుక/ తొర్రూర్ జనవరి 23.

తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో శుక్రవారం ఘనంగా ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని ఐదు పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటు హక్కుపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహనను కల్పించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత విలువైన ఆయుధమని, దాని వినియోగంతోనే ప్రజల అభిప్రాయాలు పాలనలో ప్రతిబింబిస్తాయని నిర్వాహకులు వివరించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, అలాగే బహిరంగ సమావేశాల ద్వారా ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటరు నమోదు విధానం, ఓటు వినియోగంలో జాగ్రత్తలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. యువత ఓటింగ్లో చురుకుగా పాల్గొంటేనే ప్రజాస్వామ్యం మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి పాఠశాల విద్యార్థులు కూడా ఓటు విలువపై నినాదాలు చేశారు ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుని బాధ్యత అని విద్యార్థులు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ బూత్ స్థాయి అధికారులు కవిత, సరోజ, అలివేలు, సరస్వతి, సిహెచ్.యాకయ్య, జి.యాకయ్య తో పాటు స్థానిక ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



### గ్రామపంచాయతీలో వసంత పంచమి

## అక్షరాభ్యాస కార్యక్రమం...

**(మన సాక్షి గొంతుక) జనవరి 23, పినపాక ప్రతినిధి.గద్దల నాగేశ్వరరావు.**అశ్వాపురం మండలం గ్రామ పంచాయతీ పరిధిలోని చర్చి బజార్‌లో ఉన్న అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తుళ్లూరు ప్రకాష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్య అనేది పిల్లల భవిష్యత్తుకు పునాది అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ స్వప్నా రెడ్డి, టీచర్ అన్నపూర్ణ, గ్రామస్తులు రాధా,ఆర్.కే. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## దహన సంస్కరాలకు మేము సైతం మిత్ర మండలి ట్రస్ట్ ఆర్థిక సహాయం.

(మన సాక్షి గొంతుక) జనవరి 23,పినపాక, ప్రతినిధి, గద్దల నాగేశ్వరరావు..మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా..శుక్రవారం మణుగూరు మండలంవిప్పల సింగారం గ్రామ పంచాయతీ +వీ ఆఫీస్ ప్రాంతానికి చెందిన..బట్టి సరోజనమ్మ (50) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించారు ఇది తెలిసి..మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ స్పందించి ట్రస్ట్ ద్వారా సరోజనమ్మ కుటుంబ సభ్యులకు 3000/- రూపాయలు దహన సంస్కరాల కోసం అందచెయ్యడం జరిగింది..ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్ యాదవ్, అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్,ట్రస్ట్ సభ్యులు పి.జగన్ మోహన్,చిందుకూరి రామారావు,అమూల్ శ్రీనివాస్,గ్రామ పెద్దలు ఉపసర్పంచ్ కనకయ్య, సోడెం రవి,యగ్గడి మురళి, తదితరులు పాల్గొన్నారు.




### జన సేన పార్టీ కార్యాలయం లో ఘనంగా సుభాష్

## చంద్రబోస్ జయంతి వేడుకలు

మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 23 భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలబడి ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేసి, స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిన అసమాన యోధుడు నేతాజీ శుభాష్ చంద్రబోస్ అని జన సేన నాయకులు కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం బిచ్కుంద పట్టణంలోని జన సేన క్యాంపు కార్యాలయం లో నేతాజీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.సందర్భంగా జన సేన నాయకులు మాట్లాడుతూడడ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో బానిసత్వపు సంకెళ్లను తెంచేందుకు నాకు రక్తం ఇవ్వండి... మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అంటూ దేశ యువతను ఉత్తేజపరిచిన నేతాజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి నిలబడి ఆజాద్ హింద్ ఫౌజ్ను ఏర్పాటు చేసి, స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిన అసమాన యోధుడు నేతాజీ శుభాష్ చంద్రబోస్ అని జన సేన నాయకులు కొనియాడారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా.




మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి23కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల రానున్న ఎంపిటిసి ఎన్నికల్లో ఒకటో వాడు నుండి ఏడో వార్డు వరకు నా వార్డు అభివృద్ధియే నా ధ్యేయం నాయకుడిగా కాదు సేవకుడిగా వస్తున్ననా వాడలోని నిరుపేద కుటుంబాల సమస్యలు ఏందో పూర్తి అవగాహన ఉన్న బిడ్డగా వస్తున్న.ఒకసారి ఆదరించి ఆశీర్వదించండి జుక్కల్ గ్రామం 1వ వార్డు 7వ వార్డు ఒక గొప్ప అభివృద్ధి కలిగిన వార్డుగా చేసి చూపిస్తా వార్డు అభివృద్ధి విషయంలో వెనుకకు తగ్గే ప్రసక్తి లేకుండా ఎదిరించి కొట్లాడే బిడ్డగా ప్రశ్నించే గొంతుకనై వార్డులను అభివృద్ధి చేస్తా ఆశీర్వదిస్తారని మీ బిడ్డగా ప్రజా సమస్యల పైన అవగాహనున్న బిడ్డగా వస్తున్న నిరుడి రాజు .రాబోయే ఎంపిటిసి ఎన్నికల్లో జుక్కల్ లో 1వ వార్డు నుండి7వ వార్డు వరకు అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని వార్డు ప్రజలు ఆశీర్వదించి నాకు ఆండగా ఉండాలని కోరుతున్నాను. నా వార్డులను అభివృద్ధి చేయాలని తపనతో నాయకుడిగా కాదు సేవకునిగా వస్తున్న. మీ కళ్ళ ముందు నిత్యం ఉన్న బిడ్డగా కష్టాల్లో- సుఖల్లో పాలుపంచుకునే మీ ఇంటిలో ఒక కొడుకుగా ఉంటూ అనునిత్యం మన వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న పాలుపంచుకుంటానని పోరాడుతాను అని వార్డులో ఉన్న సమస్యలను శాశ్వత పరిష్కారం చేస్తానని తెలుపుతున్నాను జుక్కల్ ఆదర్శవంతమైన వార్డుగా చేసి చూపిస్తా అని పేర్కొంటున్నాను.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



మన సాక్షి గొంతుక జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి 23బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల బరిలో బీజేపీ పార్టీ నుంచి ఏడో(7) వార్డు కౌన్సిలర్ బరిలో పోటీ చేయడానికి యువ నాయకుడు బి. బి. పటేల్ మద్దతుతో గోపి శ్రీనివాస్ సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లవేళలా అందుబా టులో ఉంటూ ప్రజాసేవ కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి తాను కట్టుబడి ఉంటానని అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఒక అవకాశం ఇవ్వండి అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పన సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణం వంటి ఇంటింటికి మంచినీటి సదుపాయంతో పాటు నిరుద్యోగ యువతకు లైబ్రరీ ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఆయన తెలిపారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.



## శంకర్‌పల్లి శిశు మందిర్

### పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో అనిశెట్టి సురేష్ స్వప్న దంపతులు సరస్వతీ మాతకు అభిషేకం, సరస్వతి మాత యజ్ఞం చేశారు. చిన్నారి బాలబాలికలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలను రాజేశ్వర్ జోషి నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డా. జయప్రకాష్, రామ్మోహన్, డా. సంపత్ కుమార్, దామోదర్ రెడ్డి, కార్యదర్శులు శ్రీపాల్ రెడ్డి, గోపాల్, కాశీనాథం, ఈశ్వరయ్య, పాఠశాల ప్రధాన ఆచార్య శిరీష, మాతాజీలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## మోకిలలో కావలి సుధాకర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధి లోని మోకిల గ్రామంలో కావలి సుధాకర్ స్మారక క్రికెట్ టోర్నమెంటును స్థానిక ఉపసర్పంచ్ మాధవి సురేందర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచి మాధవి మాట్లాడుతూ కావలి సుధాకర్ 8 వ స్మారక క్రికెట్ టోర్నమెంటును నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం 8 మ్యాచులు పాల్గొన్నాయి. అందులో ఫైనల్ లో ఆరెంజ్ టీం, కేజీఎఫ్ టీం తలబడ్డాయి. ఫైనల్ లో విజేతగా ఆరెంజ్ టీం గెలుపొందింది. యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, యువత శారీరకంగా దృఢంగా ఉండాలని, క్రీడల్లో పాలుపంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో యువతకు ఏ విషయంలోనైనా ఏ రంగమైనా సంపూర్ణ సహకారం అందజేస్తామని పేర్కొన్నారు. శుక్రవారం గెలిచిన టీములకు జనవరి 26న మోకిల గ్రామపంచాయతీలో బహుమతులను అందజేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంజీవ, జ్ఞానేశ్వర్, జైపాల్, మల్లేష్, లక్ష్మణ్, డానియల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## రిషి మెమోరియల్ స్కూల్లో సామూహిక అక్షరాభ్యాసం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు జనవరి 23 మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని రిషి మెమోరియల్ స్కూల్లో వసంత పంచమి పునస్కరించుకొని సామూహి క అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించబడినది. వాసుదేవ శర్మ పంతులు సరస్వతి అమ్మవారి దగ్గర పలకలు పెట్టి పూజ చేసిన అనంతరం వచ్చిన అతిధుల చేత పిల్లలకు ఇచ్చి అక్షరాభ్యాసశీ చేయించినారు. గ్రామ సర్పంచ్ సంద్రుగుస్రవంతి - సతీష్, ఉపసర్పంచ్ మహ్మద్ రఫీక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి, సంద్రుగు శ్రీకాంత్, పిల్లలను వాళ్ల ఒడిలో కూర్చోబెట్టి పలక మీద పదాలను రాయించి అక్షరాభ్యాసం చేయించినారు.వారు మాట్లాడుతూ స్కూల్ మేనేజ్మెంట్ ఈరోజు ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం పిల్లలు మీరందరూ మంచిగా చదువుకొని ఉన్న స్థాయిలో ఎదగాలని ఆశీర్వాదం ఇచ్చారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ మాట్లాడుతూ వసంత పంచమి రోజు శ్రీ సరస్వతి మాత జన్మించిన రోజు ఈ విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసము చేయించుకున్న చిన్నారుల్లో గ్రహణశక్తి, జ్ఞాపకశక్తి, మేధాశక్తి పెంపొంది చక్కటి విద్యావంతులు కాగలరని, విద్యతో పాటు సంస్కారం పెద్దల పట్ల గౌరవం ఇవ్వాలని వివరించారు. వర్గల్ సరస్వతి ఆలయం నుంచి తీసుకువచ్చిన ఫలకాలు ఉచితంగా పంపిణీ చేశామని అతి చేరువలో తక్కువ ఖర్చుతో మంచి విద్యను అందించిన పాఠశాల రిషి మెమోరియల్ పాఠశాల అని ఛైర్పర్సన్ సుష్మ తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించడమే ముఖ్య లక్ష్యం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ శ్రీ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల,ధర్మకంచ, జనగామ నందు మెగా పేరెంట్స్ మీటింగ్



కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పేరెంట్స్ తో మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రజా ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ బోర్డు ఉచిత విద్య,అడ్మిషన్స్,పాఠ్య పుస్తకాలు,ఆధునిక తరగతి గదులు,డిజిటల్ క్లాస్ రూమ్స్, అన్ని సౌకర్యాలతో సైన్స్ ల్యాబ్స్,ఆన్లైన్ అటెండన్స్ మరియు తల్లితండ్రులకు మెస్సేజ్ లు,విద్యార్థులకు చదువుతో పాటు ఆట స్థలాలు,ఆట వస్తువులు సమాకూర్చడం,యోగ మానసిక వికాస తరగతులు, స్టూడెంట్స్ కౌన్సిలర్స్ ఇలా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నది.కావున ఈ సౌకర్యాలను విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఉపయోగించుకోని రాబోయే ఎగ్జామ్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించడమే ముఖ్య లక్ష్యం అని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ లెక్చరర్ వేముల శేఖర్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ పస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవి ప్రసాద్, విద్యార్థుల తల్లితండ్రులు మరియు అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు నిర్మాణానికి భూమి
# పూజ చేసిన సర్పంచ్

మన సాక్షి/మల్యాల,ఎన్, శ్రీనివాస్



మల్యాల మండల కేంద్రంలో ని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించనున్న మరుగుదొడ్లు కు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసిన సర్పంచ్ బోట్ల జయప్రసాద్. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వినయ్, పంచాయతీ కార్యదర్శి,పి ఆర్ ఏ ఈ,పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి శ్రీ చైతన్య స్కూల్లో
## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ యాజమాన్యం సరస్వతీ మాత చిత్రపటానికి పూల పూలమాలలు వేసి, చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం పల్లె వెంకట్, ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, కోఆర్డినేటర్స్ స్వామి, వీరమని, పూజ, ఏవో చంద్రశేఖర్ రెడ్డి, డిన్ అజయ్, ఇన్చార్జులు స్వాతి, రాధిక, అనిసా, ఆస్మా, మాలతి తదితరులు ఉన్నారు.



## జిల్లా ఏఇఓ ల నూతన
# కార్యవర్గం ఏర్పాటు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** జనగాం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.నూతన అధ్యక్షులుగా గిరిరాజు అనిల్ కుమార్(ఏఇఓ జనగాం),కార్యదర్శిగా బూర్ల నర్సింహులు(ఏఇఓ మల్కాపూర్) ట్రెజరర్ గా మాన్యపు దీపక్ (ఏఈఓ ఈరవెన్ను) క్లస్టర్ ఉపాధ్యక్షులుగా బి.స్పందన,వినయ్ కుమార్ , సంయుక్త కార్యదర్శిగా జగదీష్ (నర్మెట్ట)లను సంయుక్తంగా ఏకగ్రీవంగా జిల్లా ఏఈఓ ల సమక్షంలో ఎన్నుకున్నట్లు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు
# పలకలు పంపిణీ



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:** సరస్వతి మాత జన్మదిన వసంత పంచమి పురస్కరించుకొని వాసవి క్లబ్ గెలాక్సీ,లయన్స్ క్లబ్ జనగాం,లైన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ సంయుక్తంగా గట్టు శ్రీనివాస్ సహకారంతో వాసవి క్లబ్ గెలాక్సీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం మరియు స్కూల్ బ్యాగులు పలకలు పంపిణీ చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో వాసవి క్లబ్ గెలాక్సీ జోన్ చైర్మన్ బుస్సా సిద్దేశ్వర్లో,వాసవి క్లబ్ గెలాక్సీ ప్రెసిడెంట్ తాడూరి సంతోష్ రాజు,సెక్రెటరీ ఉప్పుగళ్ల సోమేశ్వర్,ట్రెజరర్ రామిని ఈశ్వర్, కూర అమృత్,అంగన్ బడి సూపర్వైజర్ పూర్ణిమ,టీచర్ అనిత,ఆయమ్మ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు మోటర్ వెహికల్
# ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని ఎస్ వి మోడల్ హైస్కూల్లో నిర్వహించిన రోడ్డు భద్రత సదస్సు అవగాహనపై స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అయినటువంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలు కూడా 18 సంవత్సరాలు దాటిన వారు వాహనాలు నడపాలి అంటే కచ్చితంగా వారు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అంతేకాకుండా వాహనాలు నడిపేటప్పుడు వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ అదేవిధంగా వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి సిగ్నల్స్ ను చూసుకొని వెళ్లాలి అదేవిధంగా ప్రతిదీ కూడా వారు ఆ విద్యార్థి దశ నుంచి నేర్చుకోవాలని చెప్పడం జరిగింది ఎవరైనా 18 సంవత్సరాల లోపు అంటే మైనర్ గా ఉన్నవారు వాహనాలు నడిపినట్లయితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అలాంటి కొత్త చట్టాలు వచ్చినాయి అంతేకాదు వారికి ఇచ్చినటువంటి వాహనాల యాజమాన్యాలు కావచ్చు వారి తల్లిదండ్రులు కావొచ్చు వాహనాలు ఇస్తే 25 వేల జరిమానా అదే విధంగా వారికి జైలు శిక్ష పడే అవకాశాలు కూడా ఉన్నాయి అంతేకాకుండా బండిని కూడా సీజ్ చేయడం జరుగుతుంది కావున ఈ విషయాలను వారు గుర్తించుకోవాల్సిందని చెప్పారు అంతేకాకుండా విద్యార్థుల దశనించే ఈ 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరులు కూడా వాహనాలు నడపాలంటే మొదటిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి బండికి ఆర్ సి పేపర్స్ పొల్యూషన్ అదేవిధంగా ఇన్సూరెన్స్ మొత్తం కూడా ఆ వెహికల్ సంబంధించినటువంటి డాక్యుమెంట్స్ ఉండాలి వ్యక్తిగతంగా లైసెన్స్ కూడా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని లైసెన్స్ తీసుకునే విధానము మొదటిగా లెర్నింగ్ లైసెన్స్ కి అప్లై చేసుకోవాలి అది వచ్చిన పిమ్మట ఒక 30 రోజుల తర్వాత మళ్లీ డ్రైవింగ్ కొరకు అప్లై చేసుకొని వచ్చి డ్రైవింగ్ చేయాలి చేసిన తర్వాత ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సు కార్డు ను వారు పొందగలుగుతారు డ్రైవింగ్ లైసెన్స్ అనేది ప్రతి వాహనం నడిపే వ్యక్తికి ప్రాముఖ్యమైనది అని చెప్పారు అని విద్యార్థులకు పిలుపునివ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మిర్యాలగూడ ఎం ఎల్ ఏ, సబ్ కలెక్టర్,అదేవిధంగా డిఎస్పి,అదేవిధంగా సి ఐ లు ఎస్సైలు పోలీస్ సిబ్బంది ఆర్ టీ ఏ డిపార్ట్మెంట్ సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది

## ఉచిత గర్భకోశ వ్యాధుల
# చికిత్స శిబిరము



**మన సాక్షి గొంతుక రఘునాథ్ పల్లి** మండలంలోని వెల్ది గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము నిర్వహించడం జరిగినది ఈ శిబిరమును గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్ శిబిరమును ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరమునకు 66 పశువు రాగా వాటికి స్థానిక డాక్టర్ అసిఫా వాటికి గర్భకోశ వ్యాధి నిర్ధారణ చేసి మందులు పంపిణీ చేయడం జరిగినది డాక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేసిన ఆడ దూడలు పుట్టే సీమను గోపాలమిత్రుల వద్ద మరియు అన్ని అందుబాటులో ఉన్నదని రైతులు ఉపయోగించుకోవాలని కోరడం జరిగినది అదేవిధంగా జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ సూపర్వైజర్ ఏళ్ల జయపాల్ రెడ్డి మాట్లాడుతూ పాడి రైతులు చూడు నిల్వని పశువులు ఏమైనా ఉంటే ఇటువంటి క్యాంపులో చికిత్సలు చేయించుకుని చూడనిచ్చే విధంగా చూసుకోవాలని అదేవిధంగా పశువులకు విధిగా పచ్చి గడ్డి మినరల్ మిక్చర్ అందించాలని కోరారు శిబిరానికి స్థానిక వెటర్నరీ అసిస్టెంట్ సుధాకర్ గోపాల మిత్రులు చండీ కుమార్ ,పి యాకన్న ,పశుమిత్ర సరళ మరియు గ్రామ పాడి రైతులు పాల్గొని ఈ శిబిరం విజయవంతం చేయడం జరిగినది.

# తూప్రాన్ గడ్డపై మున్సిపల్ ఎన్నికల్లో
# కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం మంత్రి



**మెదక్ జిల్లా మనసాక్షి ప్రతినిధి సిజిఆర్ జనవరి23** కల్వకుంట్ల కుటుంబ అహంకార పాలనకు తెలంగాణ ప్రజలే గుణపాఠం చెప్పారని, లక్షల కోట్ల రూపాయల అవినీతి, అప్పుల పాలనకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఘనమైన తీర్పు ఇచ్చారని తెలంగాణ రాష్ట్ర మంత్రి జి. వివేక్ వెంకటస్వామి ఘాటుగా విమర్శించారు. శుక్రవారం తూప్రాన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు.కేటీఆర్ హయాంలోనే బి.ఆర్.ఎస్ పార్టీకి 8 అసెంబ్లీ సీట్లు చేజారాయని, సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు బి.ఆర్.ఎస్‌కు గట్టి షాక్ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజలు ఇక బి.ఆర్.ఎస్ పార్టీని నమ్మే స్థితిలో లేరని, అహంకారం, కుటుంబ పాలన, అవినీతికి ప్రజలు చీ కొట్టారని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తూప్రాన్‌కు 15 కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు మంజూరు చేయించడంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కీలక పాత్ర పోషించారని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ఆయన కృషితో సుమారు 8 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ప్రశంసించారు. 'ఇందిరమ్మ' పథకం కింద త్వరలో తూప్రాన్‌కు 3,500 ఇళ్లు మంజూరు కానున్నాయని వెల్లడించారు.రాజీ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల పోరం ఉపాధ్యక్షులుమంత్రి జి. వివేక్ వెంకటస్వామి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి, భూమిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, గజ్వేల్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు తాడురి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగరాజు గౌడ్ , దీపక్ రెడ్డి, కొక్కొండ శ్రీధర్ రెడ్డి, భగవాన్ రెడ్డి , శ్రీకాంత్ రెడ్డి, నర్సింలు, బాలకృష్ణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గొల్లపల్లి సంతోష్ రెడ్డి, మనోహరాబాద్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెంటా గౌడ్, నాయకు బొంది సిద్ధిరాములు గౌడ్, కోడిప్యాక నారాయణ గుప్త, మామిండ్ల కృష్ణ, మామిడి వెంకటేష్, బక్క సత్యనారాయణ గౌడ్, సర్పంచ్‌లు బక్క నవీన్, దీపక్ రెడ్డి, నాగరాజ్ యాదవ్, చుక్క శ్రీశైలం, చింతల జయరామ్, దోమలపల్లి కృష్ణ, చీర్ల భాస్కర్, దుర్గం సబిత నగేష్, తీగల అజయ్ కుమార్, ఆబోతుపల్లి నర్సింగ్ రావు, గుర్రం రాము, మొతుకు దుర్గాప్రసాద్, మొతుకు ప్రవీణ్, మొతుకు ప్రశాంత్, రామునిగారి చిన్న నాగరాజు గౌడ్, బజారు విశ్వరాజు, చిట్టిమిళ్ల అనిల్ కుమార్, రామునిగారి శ్రీశైలం గౌడ్, తుమ్మెట శ్రీనివాస్ యాదవ్, స్వర్గం శ్రీకాంత్, బొడ్డు నాగభూషణం, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, సాధ వెంకటరాములు, మహమ్మద్ షరీఫ్ భాయ్, జింక మల్లేష్, మలావత్ హరిచంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్వో ను సన్మానించిన
# కాంగ్రెస్ సర్పంచులు...

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** బచ్చన్నపేట మండల తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఇంద్రవెల్లి హుస్సేన్ ని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ సర్పంచులు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఇజ్జగిరి రాములు, అల్వాల నర్సింగరావు, కేమిడి స్వప్న శ్రీనివాస్, సిద్ది నర్సమ్మ మల్లయ్యలు మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండకింది హరిబాబు గౌడ్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ లతో కలిసి శాలువలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల నాయకులు బాలకిషన్ గౌడ్, వంచ వెంకట్ రెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఇప్ప శ్రీధర్ రెడ్డి, జ్యోతి భాస్కర్,దాత్రపు నరేష్, గార్లపాటి మైపాల్ రెడ్డి, కన్రాజ్ కొండయ్య, జంగిలి సామి, జంగిటి కృష్ణ, చొక్కా నరసింహులు, మొద్దు భాస్కర్, ఇజ్జగిరి నరేష్, ప్రవీణ్, పెరమళ్ళ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.